# చేదుమందు

కాసుల ప్రతాప్‌రెడ్డి

"వాస్తవాలు చేదుగా ఉంటాయి" అని అన్నాడు ఆధునిక కవి అమర్‌శంకర్. అమర్‌శంకర్ నాకు చిన్ననాటి మిత్రుడు. నేను అక్షరాలను కవిత్వీకరించి మానేసిన వాడ్ని. రాజకీయ వేత్తలను రుచికరంగా వండుతున్న వాడ్ని. పాత్రికేయ వృత్తిలో ప్రవేశించిన తర్వాత కవిత్వాన్ని వదిలేశాను. కవిత్వం నన్ను వదిలేసిందో, నేను కవిత్వాన్ని వదిలేశానో కూడా తెలియని స్థితిలో ఉన్నవాడ్ని. 'నువ్వు రాయడం మానేయకపోతే ఈ రోజుకి స్టార్ పొయెట్‌వి అయ్యేవాడివి' అంటూంటాడు అమర్‌శంకర్. అయితే కవిత్వం చదవడం మాత్రం మానేయలేదు. అందుకే అర్జంటుగా కవిత్వం మీద రివ్యూలు కావాలంటే నన్నే పట్టుకుంటాడు మా పత్రికలో సాహిత్యం పేజీ నిర్వహిస్తున్న సీనియర్ సబెడిటర్. పూర్తిగా నేను సాహిత్యానికి దూరం కాలేదు కాబట్టీ, అందునా పత్రికలో పనిచేస్తున్నాను కాబట్టీ అమర్‌శంకర్ నన్ను వదిలిపెట్టలేదు. పైగా నేను బ్యాచులర్‌ను. రెండు గదుల పోర్షన్ అద్దెకు తీసుకొని ఉంటున్నా. ఫోనొకటి పెట్టించుకున్నా. దీంతో అమర్‌శంకర్‌కు నా స్నేహం మరీ అవసరమైంది. ఈ మధ్య వాడు, వాడితో పాటు వాడి సహచర కవులు నా రూమ్‌కు రావడం మరీ పెరిగింది. దీంతో నా ప్రైవసీకి ప్రమాదమేర్పడింది. అమర్‌శంకర్ వచ్చాడంటే నాకు ఈ మధ్య దిగులు ఆవరిస్తోంది. ఈ దిగులుతో పరధ్యానంగా ఉన్నా నేను వాడి మాటలను చెవికెక్కించుకోలేదు.

"వాస్తవాలు చేదుగా ఉంటాయి, అవును కదా!" అన్నాడు గట్టిగా.


"అవును అందుకనే నిజం చెప్పడానికి నేను జంకుతున్నా" అన్నాను.

"ఏమిటి?" అన్నాడు వాడు. పెదవులను సున్నా చుడుతూ. డైరెక్ట్‌గా చెప్పడం ఇష్టం లేక, కవి కదా, సున్నిత మనస్కుడై ఉంటాడు. బాధపెట్టడం ఎందుకని ఇన్‌డైరెక్ట్‌గా చెప్పా - "ఎవరైనా నిద్రలో గురక పెడితే నాకు నిద్రపట్టదు" అని.

ప్యాంట్ జేబులో రెండు చేతులూ పెట్టుకొని పాన్‌షాప్ వైపు విలాసంగా నాతోపాటు నడుస్తూ "సామాజిక స్పృహ లేనివాళ్ళే గురక పెడ్తారు" అని సిద్ధాంత ప్రతిపాదన చేశాడు. నాకు నవ్వాలో, ఏడ్వాలో అర్థం కాలేదు. పక్కనున్న నా బాధను అర్థం చేసుకోలేనివాడు సమాజాన్ని ఎట్లా అర్థం చేసుకోగలడనే సందేహం కలిగింది.

పైగా వాడు ఉద్యమ కవిత్వం రాస్తున్నాడు. అట్లా తాను ఉద్యమానికి అంకితమవుతూ త్యాగం చేస్తున్నాను కాబట్టి తనను సంతోషపెట్టడం నా బాధ్యత అని స్ఫురింపజేయడంవాడికిఅలవాటు. అది నాకు మహా చిరాకు. కవి తన కోసం, తన అనుభవాలను, అనుభూతలను పాఠకులతో పంచుకోవడానికి కవిత్వం రాస్తాడనేది నా నమ్మకం. అయితే ఆ కవిత్వంలో సమాజం ప్రతిఫలించే కవిత్వం ఉత్తమమైందనేది నా ఆలోచన. కవిత చివరి రెండు లైన్లలో ఉద్యమాన్ని పొగిడినంత మాత్రాన ఎవడూ ఉద్యమ కవి కాడనేది నా విశ్వాసం. అట్లాంటి కవిత్వం రాస్తూ త్యాగం చేస్తున్నానని అందరి మీదా పడిపోవడం నాకు మహామంట. అందుకే ఈ మధ్య అమర్‌శంకర్ అంటే నాకు చిరాగ్గా ఉంటోంది. పైగా రిపోర్టింగ్‌తో ఊరంతా తిరిగి వచ్చి అలసిపోయిన నన్ను కునుకు తీయనీయకుండా మాట్లాడిస్తుంటాడు. తన కవిత్వం గురించి, బడా కవులతో తనకున్న పరిచయాల గురించి, తనకు కితాబులిచ్చే సాహితీవేత్తల గురించి వినిపించి నిద్రపోతాడు. వాడు నిద్రపోయాడంటే ఇంటికప్పు అదిరిపడేలా గురకపెడ్తాడు. అందుకే నువ్వు నా ప్రైవసీని దెబ్బతీయొద్దని పరోక్షంగా చేప్తే వాడు నాకో సిద్ధాంతం వినిపించాడు.

ఈ మధ్య అమర్‌శంకర్ అంటే నాకు చిరాగ్గా ఉంటోంది. పైగా రిపోర్టింగ్‌తో ఊరంతా తిరిగి వచ్చి అలసిపోయిన నన్ను కునుకు తీయనీయకుండా మాట్లాడిస్తుంటాడు. తన కవిత్వం గురించి, బడా కవులతో తనకున్న పరిచయాల గురించి, తనకు కితాబులిచ్చే సాహితీవేత్తల గురించి వినిపించి నిద్రపోతాడు.



పాన్‌షాప్‌లో రెండు సిగరెట్లు తీసుకొని వాడికి ఒకటి అందించి నేనొకటి అంటించి దమ్ము లాగాను. అమర్‌శంకర్ వస్తే నాకిదో భారం. వాడు సిగరెట్ల మీద సిగరెట్లు కాలుస్తూనే ఉంటాడు. సిగరెట్ల ఖర్చంతా నాదే. జేబులు గలగలలాడుతున్నప్పుడు ఏమీ అనిపించదుగానీ డబ్బులు లేనపుడు వాడి సిగరెట్ల ఖర్చు మోయలేని భారంగా తోస్తుంది.

సిగరెట్ దమ్ములాగుతూ పాన్‌షాప్ పక్కనే ఎదురెదురుగా నిలుచున్నాం.

"హైదరాబాద్ ఏం పనిమీద వచ్చావు? " అడిగాను.

"జాతుల పోరాటాల మీద సభ జరుగుతోందీ సాయంత్రం. దాని కోసం వచ్చా."

"నువ్వు స్పీకర్‌వా?"

"కాదు. మీటింగ్‌కు వెళ్తే లిటరరీ పర్సన్స్ అందరూ కలుస్తారని. ఈ మధ్య మాంచి కవితలు నాలుగు రాశా. ఎట్లాగూ మీ ఆఫీసుకు వచ్చా, కాబట్టి సమస్య లేదు. ఇక్కడో కవిత ఇచ్చేశా. మిగతా పేపర్ల వాళ్ళు మీటింగ్‌కు వస్తారు. అక్కడ వాళ్ళకు అందజేస్తా".

"ఇప్పుడు జాతుల పోరాటం మీద మీటింగ్ ఎందుకట?" అడిగా.

నా వైపోసారి వాడు చిరాగ్గా చూశాడు.

"హైదరాబాద్‌లో ఉంటూ నువ్వు పట్టించుకోవడం లేదా?" అని ప్రశ్నించాడు.

"పొలిటికల్ డెవలప్‌మెంట్స్‌తోనే సరిపోతోంది" అన్నా.

"మన క్రికెట్ టీమ్ వరుసగా ఎందుకు ఓడిపోతుందంటావ్!" అని ప్రశ్నించాడు విలాసంగా సిగరెట్ పొగ వదులుతూ. వాడు ఆ ప్రశ్న ఎందుకు వేశాడో నాకు అర్థం కాలేదు. దాని సందర్భం ఏమిటో అంతకన్నా అర్థం కాలేదు.

"టీమ్ స్పిరిట్ లేక" అని జవాబిచ్చా. వాడు పక పకా నవ్వాడు. ఆ నవ్వులో 'నీదొట్టి మట్టి బుర్ర' అనే అర్థం స్ఫురించింది.

"మీటింగ్‌కు టైమవుతోంది నన్ను హాల్ దగ్గర డ్రాప్ చేయ్" అని హుకూం జారీ చేశాడు. ఎప్పుడు వచ్చినా వాడి వరుస ఇదే. నా వెహికల్ వెనుక సీటు మీద కూర్చుని దాన్ని ఎటు నడిపించాలో నాకు ఆదేశాలు జారీ చేస్తుంటాడు.

"నేను అర్జంట్‌గా ఐటెమ్ రాసివ్వాలి. లేకుంటే మా చీఫ్ రిపోర్టర్ కాలర్ పట్టుకుంటాడు. నేను రాలేను" అని గుండెనంతా కూడదీసుకొని స్పష్టంగానే చెప్పా.

"ఆటోలో వెళ్తా. నువ్వు ఐటెమ్ రాసేసి హాల్‌కు వచ్చేయ్. ఇద్దరం కలిసి మీ పోర్షన్‌కు వద్దాం" అని అన్నాడు.

"ఐటెమ్ రాయడంతోనే నా డ్యూటీ అయిపోదు. పొలిటికల్ డెవలప్‌మెంట్స్ కనుక్కోవాలి" అన్నాను.

"సరేలే" అని కాస్త విసుగ్గా అని "నేను మీటింగ్ వెళ్ళి మీ ఆఫీసుకు వస్తా! ఇద్దరం కలిసి మీ ఇంటికి వెళ్దాం' అన్నాడు. చకచకా మెయిన్ రోడ్ మీదికి వెళ్ళి ఆటోను కేకేసి ఎక్కేశాడు. నేను ఆఫీసులోకి దారితీశా.

* * *

ఇద్దరం నా రెండు గదుల అద్దె కొంపలోకి అడుగు పెట్టాం. వాడు గదిలో అడుగు పెడుతూనే ఫోన్ రిసీవర్ ఎత్తి తిప్పసాగాడు. డయల్ చేస్తూనే,

"తిండి ఎట్లా?" అన్నాడు.

"నాకు తినాలని లేదు" అన్నాను నీరసంగా.

"తినకపోవడమేమిటి? తిండి కలిగితే కండ కలదోయ్" అన్నాడు గురజాడ.

"గ్యాస్ ఉంది. కుక్కర్ ఉంది. బియ్యం, పప్పు కడిగేసి కుక్కర్లో పడేస్తే ఇట్లే అయిపోతుంది" అని తేల్చేశాడు.

వంట చేయక తప్పేట్లు లేదనిపించింది నాకు. ప్యాంట్, షర్ట్ విప్పేసి లుంగీకి మారి వంట కార్యక్రమంలోకి దిగిపోయా. అమర్‌శంకర్ ఫోన్‌ల మీద ఫోన్‌లు చేస్తూనే ఉన్నాడు. వంట అయిపోయాక నేను స్నానం చేసి వచ్చి వడ్డించడానికి రంగం సిద్ధం చేస్తుంటే చూసి

"నేను స్నానం చేసోస్తానుండు" అంటూ లోపలి గదంతా శోధించి ఓ లుంగీ పట్టుకొని చుట్టుకున్నాడు. గబగబా బాత్‌రూమ్‌లోకి వెళ్ళి స్నానం చేసి పళ్లెం ముందు కూర్చున్నాడు. తింటూ మాటల్లోకి దిగాడు. అన్నం ముద్దలు నోట్లోకి నెట్టుకుంటున్నానన్నమాటే గానీ కళ్ళు మూసుకుపోతున్నాయి.

"మన క్రికెట్ టీమ్ ఎందుకు ఓడిపోతోందని అడిగా- గుర్తుందా?" అని ప్రశ్నించాడు. వాడు అడిగిన విషయం నాకు గుర్తే లేదు. అడ్డంగా తలూపా.

"టీమ్ స్పిరిట్ లేక అని నువ్వు చెప్పావు. అదైనా గుర్తుందా?" అని అడిగాడు. లేదని చెప్పా.

వాడు నావైపో సారి చూసి

"మన వాళ్ళకు అసలు బుర్ర లేదు" అన్నాడు.

నేను మాట్లాడలేదు. దాన్ని అవకాశంగా తీసుకొని నా వైపు గర్వంగా చూశాడు. అలా చూసినపుడు వాడి కళ్ళల్లో ఓ మెరుపు కనిపించింది.

"ఈ విషయాన్ని ఈ రోజు మీటింగ్‌లో ఎవరూ ప్రస్తావించలేదు. నేనో వ్యాసం రాస్తా" అన్నాడు.

"రామ్!" అన్నాను కొంత అలక్ష్యంగానే.

"ఎట్లా రాస్తానో తెలుసా?" అని అడిగాడు.

"నువ్వు రాసేది నాకెట్లా తెలుస్తుంది?" అన్నాను కాస్త విసుగ్గా. నేను తినడం ముగించా. ప్లేట్ తీసుకొని వెళ్ళబోతుంటే "కూర్చో" అన్నాడు. కూర్చున్నాను.

"జాతుల పోరాటానికి, మనం క్రికెట్‌లో ఓడిపోవడానికి సంబంధం ఉంది" అని అన్నాడు. నా నిద్ర పటాపంచలైంది. నాకు ఆశ్చర్యం వేసింది.

"జాతుల పోరాటాలను ఈ విషయం దృష్ట్యా కూడా మనం సమర్ధించాలి" అన్నాడు. నేను నోరు వెళ్ళబెట్టాను.

"మన క్రికెట్ ప్లేయర్స్ వివిధ జాతులకు చెందినవారు. జాతులు విముక్తి చెందితే ఇప్పటి క్రికెట్ ప్లేయర్లు విడిపోతారు. అప్పుడు ఆయా క్రికెట్ క్రీడాకారుల్లో జాతి చైతన్యం పెరుగుతుంది. తద్వారా క్రికెట్‌లో తమ జాతికి చెందిన టీమ్ విజయం పొందడానికి ప్లేయర్స్ గొప్ప చైతన్యంతో కృషి చేస్తారు" అని వివరించి అన్నం గిన్నెలోకి ఓ సారి తొంగి చూశాడు. అది ఖాళీ అవడం గుర్తించి గ్లాసెడు నీళ్ళు గటగటా తాగేసి తాను తిన్న ప్లేట్‌ను నా ప్లేట్‌లో వేసి లేచాడు. చేయి, నోరు కడుక్కొని వచ్చి నేను రోజూ పడుకునే మంచంపై ఒరిగిపోయాడు. నేను ఖాళీ గిన్నెలను తీసేసి వచ్చేసరికి మళ్ళీ నిద్ర ముంచుకు రావడం ప్రారంభించింది. నేను మంచం పక్క చాప వేసుకొని పడుకోబోతుండడాన్ని గమనించి నా వైపు మొహం తిప్పాడు "నాకు నిద్ర వస్తోంది. లైట్ తీసేసి పడుకుంటా" అని చెప్పి లైట్ తీసేసి పడుకోవడానికి ఉపక్రమించానో, లేదో అమర్‌శంకర్ గురకపెట్టడం ప్రారంభించాడు.



## 'అమ్మ నా మొగుడా!?'

"అమ్మా! అమ్మా!! నాన్నగారేమో...మరి,నాన్నగారేమో...."

"చెప్పమ్మా, చెప్పు...ఏంచేశారు?"

"పెరటివైపు మన పనిమనిషి తో..."

"సరసాలాడుతున్నారు కదూ!?...నిజమేనా!" అడిగింది తల్లి కంగారు పడుతూ.

"అబ్బ అది కాదమ్మా...పనిమనిషి తోమి పెట్టిన గిన్నెలు కాళ్లకు తగిలి పడిపోయారు. దెబ్బ బాగా తగిలిమిందేమో కుయ్యో మొర్రో అంటున్నారు..."

-గంటా త్రినాథరెడ్డి, టెక్కలి

## గవర్నమెంటు ఉద్యోగి మొదటి 'డ్యూటీ'!

గవర్నమెంటు ఉద్యోగంకోసం అధికారులు ఓ అభ్యర్థిని ఇంటర్వ్యూ చేస్తున్నారు.

"ఉద్యోగంలో జాయిన్ అయిన మొట్టమొదటి రోజు నువ్ ఏంచేస్తావోయ్?!"

దానికి ఆ అభ్యర్థి మహా సంబరపడిపోతూ,

"టక్కున నిద్రపోతా సార్!!!" అన్నాడు తననెంత మెచ్చుకుంటారో ననుకుంటూ.

..................

ప్రియురాలు: రాజూ! నీకో గుడ్ న్యూస్. నాకు పెళ్లి కుదిరింది.

ప్రియుడు: అయితే పెళ్లి కొడుకెవరో....!?

ప్రియురాలు: ఇంకెవరు...మీ తమ్ముడే!!

-విశ్వతేజ, చంద్రవరం, ప.గో.జిల్లా

## మతిభ్రమైక జీవులు!?

ఓ పిచ్చాసుపత్రిలో ఓ రాత్రి చాలామంది రోగులు తప్పించుకున్నారు. మర్నాడా హాస్పిటల్ సూపరెండెంట్ సెక్యూరిటీవారినందరినీ పిలిచి ఘాటుగా వాయించాడు.

"అంతమంది రోగులు ఒకేసారి పరిగెత్తుకుంటూ వెళుతుంటే చప్పున గేటు మూయక గుడ్లప్పగిస్తూ చూస్తుండిపోయారా!?" అడిగాడు కోపంగా.

"భారత్ ఆటగాళ్లు పరుగుపందెంలో పాల్గొంటున్నారేమోనని అనుమాన పడ్డాంసార్!" నసుగుతూ చెప్పాడు ఓ సెక్యూరిటీవాలా.

..................

"డాక్టర్‌గారూ! మా అబ్బాయి కనిపించిన వారి చెప్పులన్నీ కనిపించిన చోటే పాతేస్తున్నాడు...ఇదేమైనా జబ్బంటరా?!"

"అబ్బే! అదేం లేదండీ...మీ అబ్బాయి కరెక్టే చేస్తున్నాడు. ఉదా. మనం మామిడి టెంకల్ని భూమిలో పాతితే ఏం జరుగుతుందో మీకు తెలుసుకదా!?...ఇదీ అంతే!!!"

..................

"నీకు ఓ పక్క ఈ జాబ్ కావాలంటే... మరో పక్క ఓ యాభై వేలు నీవి కావనుకోవాలి. సరేనా!?" అన్నాడో లంచగొండి ఆఫీసర్ నిరుద్యోగితో.

"అందుకే కద్సార్. మీ ఇంట్లోంచి రెండు లక్షలు కొట్టేసి వాటిని ఖర్చు పెట్టుకుంటూ ఇదో...మీ దాకా వచ్చాను. ఏముంది. మీరూ మిగిలిన యాభై వేలు పుచ్చుకోండి."

-ఎన్.రమేష్, చల్‌గల్, కరీంనగర్ జిల్లా

## 'మా ఆవిడ నా మాట విన్నదోచ్...!'

"మా పెళ్లయ్యాక ఒకే ఒక్కసారి మా ఆవిడ నా మాట విందిరా!" గొప్పగా చెప్పుకున్నాడు చంద్రశేఖరం తన ఫ్రెండ్ రామశేఖరంతో.

"అలాగా...ఎప్పుడో అది!?"

"ఆమధ్య భూకంపం వచ్చినప్పుడు....'ఏమేవ్ బయటికొచ్చేయ్' అని అరిచా. అంతే! టక్కున బయటికొచ్చేసింది."

-ఎ.పద్మచందర్, తాడిపత్రి,
అనంతపురం జిల్లా.

**అద్భుత సిద్ధ ఉంగరం ఉచితం**

ఈ ఉంగరం ధరించుటచే, మీరు కోరిన స్త్రీ లేదా పురుషుడు ఎంతటి కఠిన మనసుగలవాడైనా, మీ పాదాల చెంత చేరుతాడు. వ్యాపారవృద్ధి, కోర్టుకేసుల్లో గెలుపు, ఉద్యోగాభివృద్ధి, శత్రుజయం, పరీక్షలలో సఫలత, కోరుకున్న వివాహం, దుష్టగ్రహ పీడ తొలగుట, సంతాన ప్రాప్తి, ఋణ విముక్తి, గౌరవం పెరగడం, ఆనందకరమైన జీవితం సాగిస్తారు. కొద్ది రోజుల వరకు ఈ ఉంగరం ఉచితంగా ఇవ్వబడుతున్నది. అందువల్ల త్వరపడి ఎక్కువ మంది లాభించాలన్నదే మా కోరిక. పేరు, గోత్రం, రాశి, జన్మ నక్షత్రం, అభిరుచులతో వ్రాయండి.

**AKHAND JYOTI ASHRAM, A2**
**P.O. LAL BIGHA (GAYA)**